



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 02 డిసెంబర్ 2025


# కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఏ ఒక్కరిని వదులుకోము



-అందరికీ న్యాయం చేస్తాం

-రాజకీయాలు పక్కన పెట్టి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి గ్రామాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకుందాం

-రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

-సమన్వయంతో పనిచేయండి : మంత్రి పొంగులేటి

-గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పని చేయాలి : మంత్రి తుమ్మల

-ఘనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ



6లో








# అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి...

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

-అభివృద్ధి పనుల భూ సేకరణ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలి

-మార్చి 2026 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి

-మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల



2లో

## నేడే తెలంగాణలో తొలి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం ప్రారంభం

- ప్రజలకు అంకితం చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి ...

-చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ,-రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



6లో

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు : పోలీస్ కమిషనర్

ఖమ్మం (సూర్య బ్యూరో): గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.




2లో

అదేవిధంగా అర్ధరాత్రి సమయాల్లో తీరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రలను పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారని తెలిపారు. విజ బుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయాని, అందులో భాగంగానే అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా

## పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

-సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి



6లో

# అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి...

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం వర్కింగ్ సీజన్ నడుస్తుందని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు మొదటి ప్రాధాన్యతగా, కేబుల్ బ్రిడ్జి నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు రెండవ ప్రాధాన్యతగా పెండింగ్ భూ సేకరణ త్వరగా క్లియర్ చేయాలని మంత్రి తెలిపారు. మున్నేరు నదికి ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం భూముల బదలాయింపు కోసం అడ్వాన్స్ పోజిషన్ వెంటనే అందించాలని సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులను మంత్రి చరవాణిలో ఆదేశించారు. మార్చి 2026 నాటికి మున్నేరు నది రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ప్రతి నెల ఎంత మేరకు పనులు పూర్తవుతాయో నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నూతన టెక్నాలజీతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాలని, హైదరాబాద్ దుర్గం చెరువు, కరీంనగర్ మానేరు నదిపై గతంలో కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, రాష్ట్రంలో 3వ కేబుల్ బ్రిడ్జి ఖమ్మం నగరంలో నిర్మాణం అవుతుందని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అనుగుణంగా అవసరమైన పవర్ లైన్స్, విద్యుత్ స్తంభాల తరలింపు పనులు 15 రోజులలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

త్రాగునీటి పైప్ లైన్, పవర్ లైన్ తరలింపు పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జిపై లైటింగ్ అద్భుతంగా ఉండేలా చూడాలని, రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలలో మన కేబుల్ బ్రిడ్జి ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని, దీనికి సంబంధించి అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని మంత్రి తెలిపారు.

ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్.టి.పి. నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలను ఒప్పించి భూ సేకరణ పూర్తి చేసి సంబంధిత ఏజెన్సీలకు త్వరగా భూమి అప్పగించాలని అన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, విద్యుత్ ఎస్ఇ, తహసీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.


# ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం..

## – ముఖ్యమంత్రి పర్యటన ఎన్నికల నిబంధనలకు విరుద్ధం, – ఎమ్మెల్సీ తాతా మధు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం – తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన తాతా మధుసూదన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనపై తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లాకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నాడో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి..బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి..బీసీలకు న్యాయం చేసినట్లు గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలోని బిఆర్ఎస్ పార్టీ కన్నా ఖమ్మం జిల్లాలో బీసీలకు రిజర్వేషన్ పేరుతో మేలు చేసినట్లు నిరూపిస్తే.. రాజీనామా చేసి ఎందుకు సిద్ధం..6 జిల్లాల్లో పర్యటన పేరుతో ముఖ్యమంత్రి ప్రజలపై ప్రభావం చూపడానికి ప్రయత్నిస్తున్నారని, ఇది ఎన్నికల నిబంధనలకు స్పష్టమైన విరుద్ధమని తెలిపారు.ముఖ్యంగా జోగులాంబ గద్వాల, భద్రాద్రి, ఖమ్మం జిల్లాల స్థానిక సంస్థల ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఈ పర్యటన జరుగుతోందని అన్నారు.ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకోవాలిముఖ్యమంత్రి పర్యటనను వెంటనే నిలిపివేయాలని, రాష్ట్ర ఎన్నికల కమిషన్, కేంద్ర ఎన్నికల సంఘం తక్షణ చర్యలు తీసుకోవాలని %మీాజ% తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు.మహిళల ఓటును ప్రభావితం చేసే ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కాదు..ఇందిరమ్మ చీరలు ఇచ్చామంటూ మహిళలు చీరలు కట్టుకొని కాంగ్రెస్‌కు ఓటేయాలని ముఖ్యమంత్రి బహిరంగంగా చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు.'ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎన్నికల విలువలను దిగజార్చడమే" అని మండిపడ్డారు.ఖమ్మం జిల్లా అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది.రెండు సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో తెల్పుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రహదారులు, గ్రామీణ ప్రగతి, పట్టణ ప్రగతి, చెత్త సేకరణ, పల్లె ప్రక్రియ%శ్రీ% పూర్తిగా కుంగిపోయాయని చెప్పారు.

**రైతుల దుస్థితి భరించలేనిది**



మద్దతు ధర పేరుతో రైతులకు దగా, ఖమ్మం మార్కెట్‌లో దళారుల దందా, వరద సాయంలో భారీ నిర్లక్ష్యం, పీఏసిఎస్ వద్ద యూరియా కోసం రైతులు రాత్రంతా కాచిన ఘటన "ఈ ప్రభుత్వం రైతులకు శత్రువులా వ్యవహరిస్తోంది" అని అన్నారు.

**సత్యాన్వేషణ లేకుండా బీసీ రిజర్వేషన్లపై మోసం**

రాష్ట్రం ప్రకటించిన 42% రిజర్వేషన్ అసలు అమలుకాని నంబర్ గేమ్ మాత్రమేనని వెల్లడించారు.ఖమ్మం జిల్లాలో మొత్తం గ్రామ పంచాయతీలు: 571, 22.2% ప్రకారం రావలసిన బీసీ సర్పంచ్ స్థానాలు: 127, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినవి: 54 మాత్రమే "ఇదే బీసీలతో చేసిన పెద్ద ద్రోహం" అని వారు వ్యాఖ్యానించారు.ప్రతి వర్గాన్ని మోసం చేసిన ప్రభుత్వం రైతులు, పేద మహిళలు, నిరుద్యోగులు, యువత ప్రతి వర్గం విశ్వాసం కోల్పోయేలా ఈ ప్రభుత్వం పాలన సాగిందని అన్నారు."రాష్ట్రంలోని అన్ని వర్గాలు మోసపోయినట్లు గ్రహిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం వచ్చింది. ప్రజల కోసం, తెలంగాణ కోసం ఈ దుర్మార్గ పాలనకు ముగింపు తప్పదని" అంటూ మీడియా మిత్రులకు వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిచ్చల తిరుమలరావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, గుండ్లపల్లి శేషు, పగడాల నరేందర్, కార్పొరేటర్ మబ్బుల్ , మాటేటి నాగేశ్వరరావు, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, లింగన్న బోయిన సతీష్, చీకటి రాంబాబు, నెమలికొండ వంశీ, షారుక్ ఆర్షత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 31 మంది బైండోవర్ : సిఐ మధిర రూరల్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలంటే గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా నిర్వహిస్తున్న మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని మధిర రూరల్ సిఐ డి.మధు అన్నారు. సోమవారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిఐ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న 31 మంది దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం మత్తులో ఘర్షణ వాతావరణంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో బెల్ట్ దందా సరికాదని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలోని స్థానిక పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు సమాచారం తెలుసుకోవాలని అన్నారు. ఎన్నికలలో ఎలాంటి సంఘటన జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ తో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 31 మంది బైండోవర్

## – సిఐ మధిర రూరల్

**మొదటిపేజీ తరువాయి**

సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం మత్తులో ఘర్షణ వాతావరణంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో బెల్ట్ దందా సరికాదని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలోని స్థానిక పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు సమాచారం తెలుసుకోవాలని అన్నారు. ఎన్నికలలో ఎలాంటి సంఘటన జరగకుండా పోలీస్ పెట్రోలింగ్‌తోపటిష్టమైనబందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు : పోలీస్ కమిషనర్



**మొదటిపేజీ తరువాయి**

నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, హోటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.



# మార్చి 2026 నాటికి అభివృద్ధి పనులు పూర్తి ...

**మొదటిపేజీ తరువాయి**

కేబుల్ బ్రిడ్జి వద్ద లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బాలపేట, బల్లేపల్లి, ఖానాపురం చెరువుల నుంచి వర్షాకాలం వరద నీరు అధికంగా వస్తుందని, దీని నియంత్రణకు 200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టామని అన్నారు. 10 రోజులలో ఎస్టిపి నిర్మాణ పాయింట్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 2026 నాటికి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం మణిహారంగా ఉండేలా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 2న కొత్తగూడెం జిల్లాలో జరుగనున్న సీఎం టూర్ విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఉంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికంగా ఖనిజాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేదని, ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని పంపిన ప్రతిపాదన ఆమోదించిన సీఎం కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయానికి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం జరిగిందని, దీనినీ సీఎం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది నిరంకుశ పాలన

**- పేదల ఇండ్లు కూల్చి రోడ్లు వెడల్పు చేయడమే అభివృద్ధా?**

**-ప్రశ్నించిన బిజెపి రాష్ట్ర నాయకులు శీలం పాపారావు**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఇండ్లు కూల్చి రహదారి నిర్మించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన చర్య, అది విధ్వంసక చర్యే అవుతుంది తప్ప అభివృద్ధి అనిపించుకోదనీ పేదల ఇండ్లు కూల్చుతూ దానిని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి అంటూ చెప్పటం సిగ్గుచేటనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు విమర్శించారు. స్థానిక పత్తి మార్కెట్ నుండి ప్రకాష్ నగర్ మరియు శ్రీనివాస్ నగర్ మీదుగా దంసలాపురం రోడ్డు కు అనుసంధానం చేస్తూ కొన్ని వందల ఇండ్లను ఏకపక్షంగా నిర్దక్ష్యంగా కూలుస్తూ వేస్తున్న బైపాస్ రోడ్డు వల్ల కొన్ని వందల జీవితాలను నాశనం చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇండ్లు కోల్పోతున్న వారికి నష్ట పరిహారంకానీ, ప్రత్యామ్నాయ నివాస సదుపాయాలను ఏర్పాటు చేయకుండా ఉన్నపలాన ఇండ్లు ఖాళీ చేసి వెళ్ళమనడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అని ఆయన దుయ్యబట్టారు.



గతంలో ఇప్పుడు ఏర్పాటు చేస్తున్న రహదారికి కూసింత దూరంలోనే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రహదారి నిర్మాణం ప్రపోజల్ ఉన్నప్పటికీ కొంత మంది స్వలాభం కోసం కావాలనే దానిని మార్చివేసి ఉద్దేశపూర్వకంగా కొన్ని వందల కుటుంబాలు నివసిస్తున్న వారి ఇండ్లను నిర్ధాక్షణ్యంగా కూల్చివేస్తూ రహదారి నిర్మించడం అభివృద్ధి ఎలా అవుతుందని అభివృద్ధి ప్రదాతలుగా చెప్పుకుంటున్న వారిని ప్రశ్నించారు. కొన్ని వందల బడుగు బలహీన వర్గాల జీవితాలను నాశనం చేసే ఈ రహదారి నిర్మాణం తక్షణమే విరమించుకోవాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, అవసరం అయితే న్యాయ పోరాటికైనా, హ్యూమన్ రైట్స్ పిర్యాదు చేయటానికి సిద్ధమని ఆయన హెచ్చరించారు.

# అరేంపుల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**-గ్రామాభివృద్ధికి బండి సతీష్ యువ నాయకుడు ముందడుగు**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:-**

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని గ్రామ అభివృద్ధి దిశగా ఒక దృఢ సంకల్పంతో ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అరేంపుల గ్రామానికి చెందిన యువ నాయకుడు జనరల్ స్థానం లో చెందిన కాంగ్రెస్ బలపర్చిన పార్టీ అభ్యర్థి బండి సతీష్ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేస్తూ గ్రామ సేవకు తనను అంకితం చేసుకుంటానని ప్రకటించడం గ్రామంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గ్రామ నాయకులు ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున నామినేషన్ వేసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలుపుతూ తమ మద్దతు ప్రకటించారు.నామినేషన్ వేయడానికి పెద్ద ర్యాలీగా బండి జగదీష్ ఆధ్వర్యంలో నామినేషన్ వేయడం జరిగింది. అనంతరం బండి సతీష్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు తాను పూర్తి స్థాయి కృషి చేస్తానని, గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే ప్రాథమిక సౌకర్యాల నుంచి అభివృద్ధి పనుల వరకు ప్రతి అంశాన్నీ ప్రాధాన్యంగా చేపడతానని హామీ ఇచ్చారు. గ్రామంలోని రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, మహిళల స్వయం ఉపాధి అవకాశాలు, యువత కోసం అభివృద్ధి కార్యక్రమాలు ఇలాంటి ప్రతి



అంశాన్ని పట్టించుకుని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.గ్రామం తన కుటుంబంలా భావించి సేవ చేయడం తన ధ్యేయమని స్పష్టం చేస్తూ, ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేయడం తన జీవితంలో ఒక గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొ న్నారు. బండి సతీష్ ముందుకు రావడం ద్వారా గ్రామ ప్రజాస్వా మ్యానికి, గ్రామీణ అభివృద్ధికి శుభ సంకేతమని గ్రామ పెద్దలు, స్థానిక మహిళలు అభిప్రాయపడ్డారు.నామినేషన్ రోజు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు బండి జగదీష్, బండి స్రవంతి, రమణ, చింతమల రవి, నాగు, బండి రవికుమార్, భాస్కర్ రావు, సలీం, అనంతరెడ్డి, మీసాల నాగయ్య, కొండపర్తి రాధాకృష్ణ పాల్గొనడం జరిగింది. గ్రామ ప్రజల్లో ఎన్నికల పట్ల మరింత ఆసక్తిని రేకెత్తించగా, నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు గ్రామస్థులు తెలియజేశారు.

# నేడు గూడెంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**- పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ,- ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,**

**సూర్య (మేజర్ న్యూస్)-**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలోని నవభారత్ లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు లో పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. అదనపు ఎస్పీ-01, డీఎస్పీ-05,సిఐలు-30,ఎస్సైలు-62,ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు -300,హోమ్గార్డ్స్-160 మరియు 07 స్పెషల్ పార్టీలు,02 ఏఆర్ ప్లాటున్స్ మొత్తం 900 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును 15 సెక్టార్లుగా విభజించి, ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు. ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఎస్పీ అన్నారు. తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ సూచించారు.

# 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 10 మంది అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి 10 మంది అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం అందించకుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్నికల విధులు చాలా కీలకమని, వీటిని సరిగ్గా చేసేందుకు సిబ్బందిని సన్నద్ధం చేసేందుకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తే, వీటికి హాజరు కాని 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, వీరిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవద్దో వెంటనే సమాధానం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

# సమన్వయంతో పనిచేయండి

**: డీసీసీ అధ్యక్షుడికి మంత్రి పొంగులేటి పిలుపు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ... వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్, మామిళ్ళగూడెం గూడెం సోషియల్ వీక్

**- గ్రాండ్‌పేరెంట్స్ డే విజయవంతంగా నిర్వహించారు**






**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

శ్రీ చైతన్య స్కూల్, మామిళ్ళగూడెం బ్రాంచ్‌లో సోషియల్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా గ్రాండ్‌పేరెంట్స్ డేను ఎంతో ఘనంగా జరిపారు.విద్యార్థులు తమ తాతయ్యలను,అమ్మమ్మలను, నాయనమ్మలను ఆహ్వానం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.పిల్లలు తమ ప్రేమను చాటుతూ అమ్మమ్మలకు, తాతయ్యలకు నానమ్మలకు ప్రత్యేకమైన బహుమతులు అందజేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అలాగే, విద్యార్థులు తమ గ్రాండ్‌పేరెంట్స్ గురించి, వారిని ఎంతగా ప్రేమిస్తారో పంచుకున్నారు.గ్రాండ్‌పేరెంట్స్ కూడా తమ భావాలను వ్యక్తం చేస్తూ, ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు స్కూల్ మేనేజ్మెంట్‌ను అభినందించారు. గ్రాండ్ పేరెంట్స్ తో వివిధ రకాల గేమ్స్ ని ఆడించారు, అందరు చాలా ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తమకు గుర్తుండేలాగా చేశారని ప్రశంసించారు. తమ చిన్ననాటి అనుభవాలను పంచుకోవడంతో కార్యక్రమం మరింత హృదయానికి హత్తుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ ,ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి ,ప్రైమరీ ఇంచార్జ్ రేణుక, సోషల్ ఫ్యాకల్టీ ఉష మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

# కాసనా తండా సిపిఐ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**– గ్రామాభివృద్ధికి అజ్మీర్ రామ్మూర్తి యువ నాయకుడు ముందడుగు.,– ఖమ్మం రూరల్ మండలం**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:–**

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని గ్రామ అభివృద్ధి దిశగా ఒక దృఢ సంకల్పంతో ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కాసనా తండా గ్రామానికి చెందిన యువ నాయకుడు జనరల్ స్థానం లో చెందిన సిపిఐ బలపర్చిన పార్టీ అభ్యర్థి అజ్మీర్ రామ్మూర్తి గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేస్తూ గ్రామ సేవకు తనను అంకితం చేసుకుంటానని ప్రకటించడం గ్రామంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గ్రామ నాయకులు ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున నామినేషన్ వేసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలుపుతూ తమ మద్దతు ప్రకటించారు.నామినేషన్ వేయడానికి పెద్ద ర్యాలీగా నామినేషన్ వేయడం జరిగింది. అనంతరం అజ్మీర రామ్మూర్తి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు తాను పూర్తి స్థాయి కృషి చేస్తానని, గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే ప్రాథమిక సౌకర్యాల నుంచి అభివృద్ధి పనుల వరకు ప్రతి అంశాన్నీ ప్రాధాన్యంగా చేపడతానని హామీ ఇచ్చారు. గ్రామంలోని రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, మహిళల స్వయం ఉపాధి అవకాశాలు, యువత కోసం అభివృద్ధి కార్యక్రమాలుఇలాంటి ప్రతి అంశాన్ని పట్టించుకుని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.గ్రామం తన కుటుంబంలా భావించి సేవ చేయడం తన ధ్యేయమని స్పష్టం చేస్తూ, ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేయడం తన జీవితంలో ఒక గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. అజ్మీర్ రామ్మూర్తి ముందుకు రావడం ద్వారా గ్రామ ప్రజాస్వామ్యానికి, గ్రామీణ అభివృద్ధికి శుభ సంకేతమని గ్రామ పెద్దలు, స్థానిక మహిళలు అభిప్రాయపడ్డారు.నామినేషన్ రోజు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ముఖ్య నేతలు బానోత్ రామ్మూర్తి, జగన్నాథం, మాలోత్ శంకర్, బానోత్ వీరన్న, కృష్ణయ్య, లచ్చన్న స్వామి, మాజీ సర్పంచ్ ఆశ, బానోత్ రాము, కృష్ణ, పాల్గొనడం జరిగింది. గ్రామ ప్రజల్లో ఎన్నికల పట్ల మరింత ఆసక్తిని రేకెత్తించగా, నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు గ్రామస్థులు తెలియజేశారు.

# పలు గ్రామాల్లో వలస ఓటర్లకు వల

**– ఓటు కోసం ఆప్యాయంగా పలకరింపులు**

**వైరా రూరల్(సూర్య న్యూస్):–డిసెంబర్ 01**

తమ సొంత గ్రామాల్లో ఓటరు జాబితాలో పేర్లు ఉండి ఆయా పట్టణాల్లో నివాసం ఉంటున్న వలస ఓటర్ల పై ఆయా గ్రామాల నాయకులు,పోటీ చేస్తున్న అభ్యర్థులు దృష్టి సారించారు.వారితో ఫోన్లో మాట్లాడుతున్నారు.తమ గెలుపుకోసం,తమ అభ్యర్థుల గెలుపు కోసం పడరాని పాట్లు పడుతున్నారు.ఓట్లు రాబట్టుకోవడం కోసం వరుసలు కూడా కలిపేసుకుంటున్నారు.హాలో బ్రో బాగున్నారా?.పిల్లలు బాగున్నారా?.మీ ఓటు మాకే వేయాలంటూ… ఆప్యాయంగా పలకరిస్తున్నారు. మన పార్టీకే ఓటు వేయాలి.మనమే గెలుస్తున్నాం,మన అభ్యర్థి గెలవబోతున్నాడు. ఓడిపోయే వారికి ఓటు వేయకండి.గెలిచే మనకు,మన అభ్యర్థుల కు ఓటు వేసిన మెజార్టీ పెరుగుతుంది అంటూ.. ఓటర్లను కాకా పడుతున్నారు. గెలిచాక మీకు ఇల్లు కావాలన్నా… పింఛన్ కావాలన్నా… ఇప్పించే బాధ్యత తమదే అంటూ హామీలు గుప్పిస్తున్నారు.



రాకపోకలు సైతం ఖర్చులు పంపిస్తామని చెబుతూనే ఫోన్ పే,గూగుల్ పే నెంబర్లు తీసుకుంటున్నారు.ఈ తంతు మండలంలో ప్రతి గ్రామంలో జరుగుతూనే ఉంది.

# బిఆర్ఎస్ పార్టీ లో చేరిన దుబ్బాక చందు – యశోద దంపతులు

**– వారితో పాటు మరో 15 కుటుంబాలు.**

**– పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సండ్ర.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలో సదాశివునిపేట గ్రామానికి చెందిన దుబ్బాక చందు%–%యశోద దంపతులు మరియు వారితో పాటు మరో 15 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య దుబ్బాక చందు యశోద ను సదాశివునిపేట బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూసంపూడి మహేష్, తుంబూరు దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, షేక్ రఫీ, మల్లూరు అంకంరాజు, అద్దంకి అనిల్, చంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటరామయ్య, పర్స కృష్ణ, సుబ్బారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ తరఫున అలవాల నామినేషన్

**కూసుమంచి –సూర్య మేజర్ న్యూస్:**

నేలపట్ల గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన అలవాల లింగయ్య జిల్లా లోని కూసుమంచి మండలం నేలపట్ల గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ఉన్నత విద్యావంతుడు,పిలిస్తే పలికే వ్యక్తి, యువకుడైన అలవాల లింగయ్య సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ఆపార్టీ సీనియర్ నేత అయిన గుండాల కృష్ణ లింగయ్య నామినేషన్ లో పాల్గొని నామినేషన్ వేయించారు.





# ట్రెజరర్ డిడిని కలిసిన దివ్యాంగ ఉద్యోగులు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

జిల్లా ఖజానా కార్యాలయంలో ఖమ్మం డి డిగా విధులు చేపట్టిన వై శ్రీనివాస రెడ్డినీ సోమవారం దివ్యాంగ ఉద్యోగుల సంఘం నాయకులు నంచర్ల పృథ్వీ మరియు జిల్లా ఖజానా కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సత్తుపల్లి నుండి వాడపల్లికి ప్రతి శుక్రవారం డీలక్స్ బస్సు

**– డిపో మేనేజర్ ఊటుకూరి సునీత**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రప్రదేశ్ లోని వాడపల్లి పుణ్యక్షేత్రానికి ప్రతి శుక్రవారం రాత్రి 10 గంటలకు ప్రత్యేక డీలక్స్ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం రాత్రి 10 గంటలకు సత్తుపల్లి బస్టాండ్ నుండి డీలక్స్ బస్సు బయలుదేరి వాడపల్లి చేరుకుంటుందని దర్శనానంతరం ఉదయం 8 గంటలకు వాడపల్లి నుండి బస్సు బయలుదేరుతుందని అన్నారు. చార్జీలు పెద్దలకు 630 రూపాయలు పిల్లలకు 340 నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేషన్ ద్వారా టికెట్లను బుకింగ్ చేసుకోవచ్చునని రిజర్వేషన్ నెంబర్ 68515 నంబర్తో టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. మరిన్ని వివరాలకు 9866619189,9550767375, 9959225962 లను సంప్రదించవచ్చునని అన్నారు.

## ఎలక్షన్ హెల్ప్ డెస్క్ లను పరిశీలించిన కలెక్టర్ అజయ్ యాదవ్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సోమవారం నాడు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఎన్నికల సందర్భంగా ఎంఎ డీవో ఆఫీస్, సత్తుపల్లి ఆఫీస్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను సందర్శించినారు. ఎంపీడీవో మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ వారిగా మెటీరియల్ సెగ్రేషన్ చేస్తున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ కిష్టారం గ్రామ పంచాయతీ క్లస్టర్ ను కూడా పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గారు, తహసిల్దార్ ,మాస్టర్ ట్రైనీ మధు , ఎంపీవో,కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ డే

**కల్లూరు డిసెంబర్01(సూర్య న్యూస్):**

కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యధికారి డా. నవ్యకాంత్ పేషెంట్లకు ఎయిడ్స్ వ్యాధి నివారణ యొక్క ప్రాముఖ్యత వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ అనేవి అపరిచిత వ్యక్తులతో జరిపే లైంగిక సంబంధాలు వల్ల, పరీక్షించని రక్త మార్పిడి వల్ల స్టెరిలైజ్ చేయని సిరంజీల వల్ల గర్భిణీ స్త్రీ నుండి బిడ్డకు ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే ప్రజలందరూ అప్రమత్తతో ఉండాలని, అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలు లేకుండా ఉండాలని, సరియైన రక్త పరీక్షా కేంద్రాల నుండి మాత్రమే రక్త మార్పిడి చేయించు కోవాలి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వివరించారు. అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీ గర్భిణీ అయిన వెంటనే తను, ఆమె భర్త తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలని అందువల్ల పుట్టబోయే బిడ్డకు ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఉంటుందని తెలిపారు.



నిశ్శబ్దాన్ని చేదించాలి ఎయిడ్స్ గురించి చర్చించాలి, ఎయిడ్స్ వ్యాధిని ద్వేషించాలి కానీ ఎయిడ్స్ రోగులను కాదు,రక్తదానం చేయాలి ప్రాణాలను కాపాడాలి,ఆరోగ్యమే మహాభాగ్యం,మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల,పల్లె ధవాఖాన వైద్యులు డా. వినీత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. ఎ. రాణి,హెల్త్ సూపర్వైజర్ రామారావు, వైద్యసిబ్బంది చార్లెస్, మేరీ మార్గరేట్,సుహాసిని, చంద్రలీల, అనూష, రవి, దుర్గపాల్గొన్నారు .

## కాటేపల్లిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు డిసెంబర్01 (సూర్య న్యూస్):**



ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం హాస్పిటల్ లో చికిత్స పొంది కల్లూరు లో తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కల్లూరు మున్సిపాలిటీ, కల్లూరు పట్ట ణానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ను సోమవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, యోగ క్షేమాలు తెలుసుకొని, ఆరోగ్యం కొరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా.అజయ్ బాబు, లక్కినేని.రఘు, మేకల కృష్ణ,బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు కాటేపల్లి రజనీకాంత్ ,చారుగుండ్ల సందీప్, కమ్మి, టైలర్ ప్రసాద్,రావుఫ్, దార్ల.నర్సింహా రావు, జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, సిహెచ్ కిరణ్, సామేలు, ఏనుగుల అంజి, మౌర్య, తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను తనిఖీ...

**-పెనుబల్లి మండలంలో 9 కేంద్రాలు ఏర్పాటు.**

**- పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పెనుబల్లి మండలంలోని నామిషన్ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను సోమవారం తనిఖీ చేసి పరిశీలించారు. పెనుబల్లి మండలంలో ఈనెల 17వ తారీఖున మూడవ విడతగా పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల మూడవ తేదీ నుండి ఐదవ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరగనుంది. పెనుబల్లి మండలంలో 9 నామినేషన్ స్వీకరణ దరఖాస్తు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పెనుబల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో...పెనుబల్లి, వియ్యం బంజర్, టేకులపల్లి, తాళ్లపెంట పంచాయతీ కార్యాలయంలో... బ్రమ్మాలకుంట, గంగాదేవి పాడు, కరాలపాడు, తాళ్లపెంట గ్రామ పంచాయతీలకు... లింగగూడెం పంచాయతీ కార్యాలయంలో... లింగగూడెం, సారథి పురం, భవన్నపాలెం, లంకపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో... లంకపల్లి, కొత్తలంకపల్లి, రామచంద్రపురం ఏరుగట్ల పంచాయతీలకు... రామచంద్ర రావు బంజర్ పంచాయతీ కార్యాలయంలో... రామచంద్ర రావు బంజర్, మండాలపాడు, చౌడవరం (కె డబ్ల్యు), పంచాయితీలకు... తెలగవరం కార్యాలయంలో తెలగవరం, కారాయి గూడెం, పాత అగ్రహారం, కందిమల్ల వారి బంజర పంచాయతీలకు.. చింతగూడెం పంచాయతీ కార్యాలయంలో చింతగూడెం, కొత్త కారాయి గూడెం, గణేష్ పాడు పంచాయతీలకు... బయ్యన్నగూడెం పంచాయతీ కార్యాల యంలో.. బయన్నగూడెం, కుప్పెనకుంట్ల, తుమ్మలపల్లి, పాత కుప్పెన కుంట్ల పంచాయతీలకు... కొండ్రుపాడు పంచాయితీ కార్యాలయంలో కొండ్రుపాడు, అడవి మలల్లేల, సూరయ్య బంజర తండా



పంచాయతీలకు ఎన్నికల దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సోమవారం పెనుబల్లి మండల కేంద్రంలోని దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. కేంద్రాల వద్ద 500 మీటర్లు హద్దును ఏర్పాటు చేసి 100 మీటర్ల దూరంలో బారికేట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం వద్ద నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాలని మండల ఎన్నికల అధికారులకు సూచించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద వాహనాల రవాణాను నియంత్రించి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖని ఆదేశించారు. కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా జనాలు తిరగకుండా నియంత్రించి ఒకే చోట నలుగురికి మించి ఉండకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ ఆఖరి రోజు ఐదు గంటల లోపు 100 మీటర్ లోపల ఉన్న వారికి టోకెన్లు ఇచ్చి దరఖాస్తు స్వీకరణకు అనుమతి ఇవ్వాలని ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల పరిశీలించిన సబ్ కలెక్టర్

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సోమవారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎనిమిది నామినేషన్ కేంద్రాల వద్ద నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలకొండ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కేంద్రాల వద్ద భారీ కేట్లి ఏర్పాటు చేయడంతో, సమస్యాత్మకంగా ఉన్న నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు సహకారం తోటి భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల విధులు పట్ల అధికారులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్య తీసుకుంటామన్నారు. నామినేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ మాణిక్యరావు, ఎంపీడీవో కావ్య, ఎంపీ ఓ రంజిత్ కుమార్, అధికారులు పాల్గొన్నారు

## జిపిఓ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలోని గ్రామ పాలన అధికారుల సంక్షేమ సంఘం మండల కమిటీని సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. గౌరవ అధ్యక్షులుగా తెలగమల్ల వెంకన్న, మండల అధ్యక్షులు బానోత్ రవి, ఉపాధ్యక్షులు నేరేటి శారద, ప్రధాన కార్యదర్శిగా బానోతు రవి, సహాయ కార్యదర్శి గా తాటి నాగరాజు, మహిళ అధ్యక్షురాలు తేనె బేబీ, కార్యదర్శిగా మేకల ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నామినేషన్ వేసిన రావెళ్ళ జ్యోతి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామ పంచాయితీ సర్పంచి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న రావెళ్ళ జ్యోతి సోమవారం తన నామినేషన్ పత్రాలు ముజ్జుగుడెంలో దాఖలు చేశారు. ప్రజల దీవెనలతో, ఆదరాభిమానాలతో తాను విజయం సాధించ గలన్న విశ్వాసాన్ని ఆమె ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగిలేని శ్రీనివాసరెడ్డికి. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ కు గువ్వల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఏ ఒక్కరిని వదులుకోము



**ఖమ్మం సూర్య బ్యూరో:**
పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఏ ఒక్కరిని వదులుకోము ఏదో ఒక స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ న్యాయం చేస్తామని స్టేట్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం సోమవారం ఘనంగా ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ప్రేమ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపికి లేదని అన్నారు. పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును లేవనెత్తాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఏం చేయకుండానే అన్నీ చేశామని మాటలు తప్ప బీఆర్ఎస్ నేతలు చేసింది ఏమీ లేదని డిప్యూటీ సీఎం అన్నారు, టిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి నక్కకి నాగలోకానికి ఉన్న తేడా ఉందని వివరించారు. దేశంలో ఎక్కడా లేని పూర్తిస్థాయి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచ పటంలో ముందు ఉంచిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరిట యూనివర్సిటీని నెలకొల్పామని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తలెత్తుకొని నిలబడేలా రూపొందించిన విజన్ డాక్యుమెంట్ చూసేందుకు ఈనెల 10 నుంచి 13 వరకు పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రజలు వచ్చి పాలుపంచుకోవాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో రాజకీయాలు పక్కన పెట్టి కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి, గెలిపించుకోండి ప్రతి గ్రామాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకుందామని డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పది సంవత్సరాలపాటు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు, పేదలు ఇల్లు అని అరిచి గీ పెట్టినా పది సంవత్సరాల పాటు ఆనాడు పాలకులు పట్టించుకోలేదు అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కో ఇంటికి ఐదు లక్షల చొప్పున ఖర్చు చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన నూతి సత్యనారాయణ బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి కావడమే కాదు వారి కుటుంబం స్వతంత్ర సమరయోధుల కుటుంబమని డిప్యూటీ సీఎం తెలిపారు. నూతి సత్యనారాయణ తండ్రి నూతి అనంతరాములు తెలంగాణ సాయుధ పోరాటంలో కర్ర సాము చేసి నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడారు, కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక ప్రశంసా పత్రాలు పొందారని తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో అన్ని వసతులతో కూడిన ఆధునిక కాంగ్రెస్ కార్యాలయం నిర్మాణానికి తెలంగాణ క్యాబినెట్ ఎకరం స్థలం కేటాయించింది, ఈ స్థలానికి చెల్లించాల్సిన డబ్బులను కాంగ్రెస్ కార్యాలయం నుంచే మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ చెక్కు రూపంలో కలెక్టర్ కు డబ్బులు చెల్లించారని తెలిపారు. నూతన కాంగ్రెస్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి నాయకులందరినీ భాగస్వాములుగా చేస్తాం అతి త్వరలో నిర్మాణ కమిటీని ప్రకటిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

**సమన్వయంతో పనిచేయండి : మంత్రి పొంగులేటి**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ కు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ... వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న



నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పని చేయాలి : మంత్రి తుమ్మల**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నలబై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇతర పార్టీల్లో ఉన్నపుడు కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. పార్టీని నమ్ముకుని కష్టపడే వారికే కాంగ్రెస్ పార్టీలో పదవులు వస్తయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయం డిప్యూటీ సీఎం భట్టి సూచనలతో నిర్మాణం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ఉత్సవాలు కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. దేశ ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ పేరుతో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు జరుగుతుందన్నారు. నేటి సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలి మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. అందరికీ సంక్షేమం అందరికీ అబివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన లక్ష్యమన్నారు. తాజా డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే తెలంగాణలో తొలి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)-.**
దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లనుప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.మంగళవారం జరగనున్న ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం ఉండకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది. మౌలిక సదుపాయాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దిన యూనివర్సిటీ ప్రాంగణం ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచింది.కొత్తగూడెం ప్రాంతం విస్తారంగా కలిగిన బొగ్గు గనులు, ఖనిజ వనరులు, భూమి అంతర్గత నిర్మాణాలకు సంబంధించిన విశిష్టతల నేపథ్యంలో, గతంలో స్థాపించబడిన మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఆధునిక భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ఈ విద్యాసంస్థ ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులతో పాటు దేశమంతటా ఉన్న విద్యార్థులకు అత్యున్నత శాస్త్రీయ పరిశోధనా అవకాశాలను అందించనుంది.జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వంటి కీలక విభాగాలతో కూడిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటి ద్వారా ఖనిజ అన్వేషణ, భూకంప శాస్త్రం, హైడ్రోజియాలజీ, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విద్యార్థులు ప్రామాణిక జ్ఞానం, ఆధునిక పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుంది. కోల్ మైన్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రాంత ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూకంప విశ్లేషణ, వరదల అధ్యయనం, భూగర్భ జలాల పరిశోధన, ఖనిజ సంపద అన్వేషణకు శాస్త్రీయ వేదికగా ఈ విశ్వవిద్యాలయం నిలవనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ "భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం స్థాపన తెలంగాణ విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. ఈ ప్రాంత భౌగోళిక ప్రత్యేకతలు, ఖనిజ సంపద, పర్యావరణ వైవిధ్యం భూవిజ్ఞాన రంగానికి అమూల్యమైన వనరు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు శాస్త్రీయ ప్రపంచంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని తెలిపారు. భూగర్భ జలాలు, ఖనిజ సంపద నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక రంగాలకు నిపుణులను తీర్చిదిద్దడంలో ఈ వర్సిటీ కేంద్ర పాత్ర పోషిస్తుందన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ శాస్త్రీయ అభివృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని రాసే చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ పరిశీలన లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)–**
గ్రామ పంచాయతీ ఎన్నికలు పక్కడిబందిగా నిర్వహించాలి అని సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంలో, జిల్లా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్, గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ ఎక్సపెన్డిచర్ పరిశీలకురాలు లావణ్యతో కలిసి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, ఏ ఓ లు, ఏ ఈ ఓ లతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణ, భద్రతా చర్యలు, పోలింగ్‌కు సంబంధించిన అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నోడల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, అన్ని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి, ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలి అని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను క్రమానుగుణంగా పరిశీలించాలని, అన్ని శాఖలు సమన్వయం గా పనిచేయాలని ఆయన స్పష్టంగా ఆదేశించారు. మొదటి దశ నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసుకుని, రెండవ దశ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు.పోలింగ్ రోజు, ముందురోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పటిష్ట భద్రత, మద్యం నియంత్రణ, పోలింగ్ నిర్వహణలో తగిన సమగ్రత కోసం వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై కూడా సవివరమైన సూచనలు అందించారు. అన్ని కార్యకలాపాలు తగిన విధంగా కొనసాగుతున్నాయా అని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించబడేలా అధికారులకు ఆదేశించారు.రోజు వారి నివేదికలు క్రమం తప్పకుండ సమయానసారం అందించాలని అన్నారు.ఎలక్షన్ వ్యయ పరిశీలకురాలు లావణ్య మాట్లాడుతూ, అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కట్టుదిట్టమైన నియంత్రణ చర్యలు అమలు చేయాలని, ఎఫ్ఎస్ఈ (ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్) మరియు ఎస్ఎస్ఈ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) బృందాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహించమని సూచించారు. అభ్యర్థుల ఖర్చులు, పత్రికా ప్రచారం, సోషల్ మీడియా వ్యూహాలు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.ఈ సమావేశం లో సిపిఓ సంజీవరావు, ఇన్చార్జి డిపిఓ సుధీర్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ టూ తెలంగాణ వయా....కట్టుకాచారం

## -భారీగా ధాన్యం అక్రమంగా తరలింపు...
## -బోనస్ కోసం ఏపీ నుంచి తెలంగాణ కు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ సరిహద్దు గ్రామం,ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం గ్రామంలో సోమవారం ఏపీ నుంచి సూర్యాపేట జిల్లా కు వస్తున్న 8 ధాన్యం లారీలను స్థానికులు అడ్డుకున్నారు.లారీ డ్రైవర్లు ను నిలదీయగా...వారి వద్ద నకిలీ ట్రక్ షీట్స్ తో తెలంగాణ ప్రభుత్వం క్వింటా కు రూ.500 బోనస్ ను నొక్కేందుకు అక్రమానికి తెర లేపారు.ఏపీ నుంచి ప్రతీ సీజన్ లో వందల లారీల ధాన్యం ను తెలంగాణ కు తరలిస్తున్నారు.ఏపీ లోని బడా వ్యాపారులు ఆంధ్రప్రదేశ్ లో తక్కువ ధరకు ధాన్యం ను కొనుగోలు చేసి తెలంగాణ లోని మద్దతు ధర తో పాటు,బోనస్ ను కూడ కొల్లగొడుతున్నారు. అక్రమార్కులకు అధికార యంత్రాంగం సహకరిస్తుందనే విమర్శలు వినవస్తున్నాయి. స్థానిక అధికారుల ప్రమేయం లేకుండా ఏపీ నుంచి ధాన్యమును విక్రయించడం సాధ్యమా అని ప్రశ్నిస్తున్నారు. వంద రాజు లారీలను ఏపీ నుంచి తెలంగాణకు వస్తుంది జిల్లా అధికార యంత్రం కు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదు. గతంలో నేలకొండపల్లి మండలంలోని శిరోమదారం వద్ద దాదాపు 30 లారీలను స్థానికులు నిలిపివేశారు. కానీ అధికారులు పట్టుకొని వదిలేసారు. అది అదునుగా భావించి ఈ ఏడాది



కూడా ధాన్యమును తరలిస్తున్నారు. దీనివలన కోట్ల రూపాయలు బోనస్సు ఏపీకి చెందిన బడా వ్యాపారులు దోచుకుంటున్నారు. మండలంలోని కట్టు కాసారం మీద సూర్యాపేటకు వెళ్లేందుకు అక్రమార్కులు మార్గము ఎంచుకున్నారు. నేలకొండపల్లి మండలంలోని రాష్ట్ర సరిహద్దులోని మెగా లేకపోవడంతో ఏపీ విక్రమార్కులకు రాజమార్గంగా మారింది. దీనికి తోడు గ్రామస్తులు సమాచారం ఇచ్చిన నెంబర్ ఇచ్చినట్టుగా వివరిస్తున్నారని అధికారులు తీరుపై స్థానికులు అగ్రహారం వ్యక్తం చేశారు. గతంలో కూడా పట్టించుమని... మరుసటిరోజే అక్రమంగా దర్జాగా చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఇప్పటికైనా ఏపీ నుంచి అక్రమ ధాన్యమును అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-



మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామునూరులో గత సంవత్సరం చదివిన 10వ తరగతి విద్యార్థులకు రాజుల దేవరపాడు గ్రామ చెందిన రిటైర్డ్ సీఐ నందూరి సీతారామరాజు జ్ఞాపకార్థం వారి కుమారులు, కుమార్తె వెంకట రామరాజు, పృథ్వీరాజు, అనురాధ అనుచేతుల మీదుగా విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి ఒక్కరికి ప్రతి ప్రతి ఒక్కరికి ప్రతి సంవత్సరం పాఠశాలకు వచ్చి విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని అన్నారు.ఈ ఏడాది చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంబాబు దాతలను అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహశీల్దార్ రామచంద్రరాజు, సంధ్యారాణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి, ఎస్.వెంకమ్మ, యం. పుల్లయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు మారాబత్తుల జమలయ్య , కె.బాబి,యం. శంకర్, ఆర్. లక్ష్మి, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయ పనులను పరిశీలించిన భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఏదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ 30 వ వార్డ్ లో గల పాత తరుణి హాట్ నందు నూతన ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయ పనులను పరిశీలించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా పరిశీలించిన వారిలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, కేసిరెడ్డి. సురేష్ రెడ్డి, భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల జోరు....

## -ఆచార్లగూడెం ఏకగ్రీవంకు నామినేషన్లు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



స్థానిక పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు రెండో రోజు జోరుగా జరిగింది. మండలం లోని 32 గ్రామ పంచాయతీ లలో నామినేషన్ల కు ప్రక్రియ ను చేపట్టారు.10 నామినేషన్ కేంద్రాలలో నామినేషన్లు వేయటానికి దప్పు, వాయిద్యాలతో భారీ ర్యాలీ నడుమ నామినేషన్లు సందడి నెలకొంది. ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ ఎస్సీ మహిళ కు రిజర్వ్ చేయటంతో అన్ని పార్టీలు సమావేశం ను నిర్వహించి ఏకగ్రీవం చేసుకునేందుకు సింగిల్ నామినేషన్ వేశారు. సర్పంచ్, 8 వార్డులకు నామినేషన్ వేశారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత భారీ ర్యాలీ నడుమ నామినేషన్ దాఖలు చేశారు.మోటాపురం లో సొసైటి మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు నామినేషన్ వేశారు. నామినేషన్ కేంద్రాలను జిల్లా పరిషత్ సిఈఓ దీక్ష సందర్శించారు.ఏర్పాట్లు గురించి చర్చించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయి....

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ సర్పంచులను గెలిపిస్తాయని నాయకన్ గూడెం పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కంచరి సైదమ్మ అన్నారు. పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో నాయకన్ గూడెం సర్పంచ్ అభ్యర్థికి పోటీ చేసేందుకు సహకరించిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తంబూరి దయాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాయకన్ గూడెం గ్రామపంచాయతీ మంత్రి పొంగులేటి ఆశీస్సులతో పలు అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మంత్రి పొంగులేటి ఆశీస్సులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దామని ఆయన పేర్కొన్నారు. సైదమ్మ కుటుంబం మంచి కుటుంబం కావడంతో ప్రజలందరూ అతన్ని కోరుకుంటున్నారని గ్రామ ప్రజలంతా సర్పంచ్ ఎన్నికల్లో దీవించాలని గ్రామ ప్రజలను ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కంచర్ల వీరారెడ్డి, పవన్ రెడ్డి,వీరన్న దామోదర్,నరేందర్ రెడ్డి,లింగారెడ్డి భీష్మాచారి, గద్దం ఉపేందర్, కందుల రాజా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఏదులాపురం మున్సిపాలిటీలో వెంపటి రవి అధ్యక్షతన వెంపటి సురేష్ బాబు గృహము నందు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంపటి రవి మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎలక్షన్స్ కి ఇప్పటినుండే కష్టపడి పనిచేస్తూ... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలి అని, మన మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా ఎటువంటి సమస్యనైనా నా దృష్టికి తీసుకొస్తే నేను ప్రత్యేకంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాడానికి కృషి చేస్తానని ఈ పని నేను ఒక్కడినే చేసేది కాదు ప్రతీ ఒక్క కార్యకర్త నాయకుడవ్వాల్సిన సమయం ఇదే అని అందరం కలిసికట్టుగా పనిచేసి భారీ విజయం కాంగ్రెస్ పార్టీకి మనం ఇచ్చే బహుమనం అని కాంగ్రెస్ పార్టీ ని మరియు కార్యకర్తలను ఆయన కొరారు . ఈ కార్యక్రమంలో వెంపటి సురేష్ బాబు ,పొన్నెకంటి నరసింహారావు ,బీరెల్లి అశోక్ రెడ్డి,శేఖర్ రెడ్డి ,కొక్కు రాజు ,యాదగిరి గౌడ్ ,జేడీ ,జూసెట్టి విజయలక్ష్మి ,తమ్మనబోయిన శేషగిరి ,బొడ్డు వెంకటేష్ ,బొడ్డు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నివాసాల మధ్య వైన్ షాపు పెట్టొద్దు

## ప్రజల ఆందోళన




సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం నగరంలోని సంబాని నగర్ బోర్డ్ ఎదుట కొత్తగా వైన్ షాపు తెరవబోతుంటే అక్కడి స్థానిక ప్రజలు సోమవారం ఆందోళన నిర్వహించారు.ఇండ్ల మధ్య వైన్ షాపు పెట్టడంతో నివాస ప్రజలకు న్యూసెన్స్ గా మారుతోందని తక్షణమే వైన్ షాపును వేరే చోటుకు మార్చుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తెలుగుదేశం నాయకులు నాగార్జునవు శ్రీనివాస్, అబ్రహాపురి జనార్ధనా చారి తదితరులు పాల్గొన్నారు.

# చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కలిసిన లింగాల

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:



ఇటీవల చాంబర్ ఆఫ్ కామర్స్ కు జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా ఎన్నికైన కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ ను ప్రధాన కార్యదర్శి సోమ నరేష్ లను బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. లింగాల వెంట రాష్ట్ర దళిత నాయకులు గుంటేటి వీరభద్రం తదితరులు ఉన్నారు.

# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ ప్రారంభించిన

- మాజీ ఎంపీ నామ
-దేశంలో తొలి సారిగా టన్ను చెరుకు సరఫరా చేసిన రైతుకు అరకిలో పంచదార ఉచితం - మాజీ ఎంపీ నామ
-రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసు - మాజీ ఎంపీ నామ
-రైతన్నలకు అండగా ఉంటా - మాజీ ఎంపీ నామ







**నేలకొండపల్లి - సూర్య మెజర్ న్యూస్:**
నేలకొండపల్లి మండలం, రాజేశ్వరపురం గ్రామం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025 -26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తీసుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నాము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు



అరకిలో పంచదార 2026-27 గానుగ సీజన్లో ఉచితంగా ఇస్తా మని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి వే ునేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు, నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు. రైతు సోదరులందరూ చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు. రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని, రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్, విభాగాధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులుతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

# పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి నివాళి



**ఖమ్మం టౌన్ న్యూస్**
పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ గారి 16 వ వర్ధంతిని ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం దగ్గర పోతురాజు రమాదేవి ముదిరాజ్ గారి అధ్యక్షతన వారికి ఘన నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ఉద్యమకారిని రమాదేవి నా మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ట్యాంకుబండ పై కృష్ణయ్య గారి విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు కృష్ణయ్య గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ములకలపల్లి సంగమేశ్వరావు ముదిరాజ్ తెలంగాణ బీసీ డెమోక్రటిక్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కృష్ణయ్య ముదిరాజ్ గారి వర్ధంతి, జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేసే వారికి కృష్ణయ్య గారి పేరు మీద అవార్డ్స్ ప్రకటించాలని కృష్ణయ్య గారి జన్మస్థలమైన కామారెడ్డి జిల్లాకు పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నర్ల శేషయ్య ముదిరాజ్ బి సి ఎఫ్ ఖమ్మం జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతిరత్నం పోలీస్ కృష్ణయ్య గారి ఆశయ సాధన కోసం పనిచేయాలని ముదిరాజ్ ఐక్యత కొరకు ముదిరాజ్ బంధువులు కృషి చేయాలని కొనియాడారు తెలంగాణ ఉద్యమకారులు బచ్చల పద్మాచారి, గోవింద గురవయ్య, పాగి వెంకన్న, పమ్మి రవి, వంగపండు పుల్లారావు, %ంని% ఆసిప్ వేగంపల్లి సురేష్, కుడితి సురేష్, లింగన్న బోయిన సతీష్, అడ్వకేట్ పిట్టల రాంబాబు, తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు

# ఈషా ఫౌండేషన్ మరియు కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగా మరియు ధ్యానం కార్యక్రమం

**-ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కాలేజీ**



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**
ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యం లో యోగా మరియు ధ్యానం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులలో మానసిక, శారీరక, ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబ డింది.చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూఈ కార్యక్రమం విద్యార్థుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి ఎంతో ముఖ్యమైనదని, తరచుగా పాఠశాల, కళాశాల, ఉద్యోగ జీవితంలో ఒత్తిడి, చింతలతో జీవితాన్ని నడిపిస్తున్నాము. ఈ యోగా మరియు ధ్యానం సాధనాల ద్వారా మనం ఒత్తిడి తగ్గించడం, శారీరక ఆరోగ్యం మెరుగుపరచడం, మరియు మనోశాంతిని పొందడం సాధ్యమవుతుందని తెలిపారు .కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ యోగా మరియు ధ్యానం కేవలం శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం మాత్రమే కాక, విద్యార్థుల కేరియర్ డెవలప్‌మెంట్‌లోనూ కీలక పాత్ర పోషిస్తాయని ఇంటెన్సివ్ స్టడీస్, ప్రాజెక్ట్ వర్క్, ఇంటర్న్‌షిప్‌లు, మరియు జాబ్ ఇంటర్వ్యూలలో విద్యార్థులు ఎక్కువ ఒత్తిడి, ఆందోళన అనుభవిస్తారని, యోగా మరియు ధ్యానం ద్వారా మనోశాంతిని సాధించడం, ఫోకస్ పెంచడం, నిర్ణయాలను సమర్ధవంతంగా తీసుకోవడం సులభం అవుతుందని తెలిపారు.విద్యార్థులు ఈ సాధనలను ప్రతిరోజూ అలవర్చుకుని, శారీరకంగా, మానసికంగా సుస్థిరంగా ఉండటం ద్వారా, తమ ప్రొఫెషనల్ జీవితంలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించగలుగుతారని, ఈ కార్యక్రమాలు కేవలం ఆరోగ్య ప్రయోజనాలు మాత్రమే కాదు, భవిష్యత్తు కేరియర్ విజయానికి ఒక బలమైన పునాదని తెలిపారు.ఈషా వాలంటీర్ హరీష్ కర్నాటి మాట్లాడుతూ యోగా మరియు ధ్యానం మన ఆరోగ్యానికి, మనసుకు, మరియు జీవితానికి గొప్ప విలువను ఇస్తాయని, యోగా ద్వారా మన శరీరాన్ని బలంగా, స్థిరంగా, మరియు శ్రద్ధగా ఉంచుకోవచ్చు. ధ్యానం మన మనసును ప్రశాంతంగా, స్థిరంగా, మరియు సానుకూలంగా మారుస్తుందని, నేటి వేరసమైన జీవనశైలి, ఒత్తిడి, మరియు ఆందోళనలు మన మనసుకు భారం కలిగిస్తాయి. ఈ సందర్భంలో, యోగా మరియు ధ్యానం మనలో సానుకూల భావాలను పెంచుతూ, శ్రద్ధ, సమాధానం, మరియు ఉత్సాహాన్ని ఇచ్చే శక్తివంతమైన సాధనాలని, ఒక రోజులో కొన్ని నిమిషాలు యోగా మరియు ధ్యానానికి సమర్పించడం ద్వారా, మనం ఆరోగ్యంగా ఉండే మరియు మన జీవితంలో సానుకూల మార్పులు తీసుకొనే అవకాశం కలిగి ఉంటామని తెలిపారు. కళాశాల అక్రమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవనంలో మనం ఫిజికల్ ఫిట్‌నెస్ మీద మాత్రమే కాకుండా మెంటల్





వెల్-బీయింగ్ మీద కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, .యోగా అనేది కేవలం వ్యాయామం కాదు.అది ఒక జీవన విధానమని, శరీరం, మనసు, ఆత్మ ఈ మూడు సమతుల్యం కావడం యోగ యొక్క ప్రధాన లక్ష్యమని, అలాగే, ధ్యానం మనసును శాంతిపరచి కేంద్రీకరణ శక్తిని పెంచుతుందని, స్ట్రెస్, ఆందోళనలను తగ్గిస్తుందని , స్పష్టమైన ఆలోచన మరియు నిర్ణయ సామర్థ్యాన్ని ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ వాలంటీర్లు భవిత సోని, బొగ్గవరపు శోభా, ప్రియాంక కొటారు, కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివరామకృష్ణ, అధ్యాపకులు, కల్చరల్ ఇంచార్జ్ ఆర్ ఎన్ ప్రసాద్, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 1 :**

మండల పరిధి చెన్నూరు గ్రామంలో జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు ప్రసంగిస్తూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రధాన ఎజెండాగా ప్రజలకు తీసుకువెళ్లి ఓటు అడుగుదామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము అభివృద్ధిని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి ఏంటో ప్రజలు గమనిస్తూ ఉన్నారని ఆయన అన్నారు విజయ అవకాశాలు ఉన్న అభ్యర్థిని ఏకాభిప్రాయంతో తమ పార్టీ తరఫున బరిలో ఉంచడం జరుగుతుందన్నారు సిపిఎం పార్టీ కూడా తమకు పూర్తి స్థాయిలో స్థానిక ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు పూర్తి మద్దతు ప్రకటించడం అభినందనీయమన్నారు నామినేషన్ లో ఘట్టం ప్రక్రియలో సర్పంచులు వార్డు సభ్యులకు గాను దీటైన వారిని నియమించడం జరుగుతుందని తెలిపారు ఈ ఎన్నికను సవాలుగా తీసుకుని స్థానికంగా పార్టీ శ్రేణులు అభిమానులు ఐకమత్యంగా పనిచేయాలని ఆయన అన్నారు గ్రామాల్లో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక ఆధిపత్య పోరులో తమ అభ్యర్థి ఖరారు చేసేందుకు గాను ముఖ్య అనుచరులచే సన్నాహక సమావేశాలు నిర్వహించటంతో గ్రామ రాజకీయాలు ఎప్పటి కప్పుడు మారనున్నాయి సోమవారం మండలంలోని చెన్నూరు గ్రామంలో ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఒకవైపు ముఖ్య అనుచరులచే సమావేశం నిర్వహించగా మరోవైపున అందుకు దీటుగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్యులచే మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు సమక్షంలో సన్నాహక సమావేశం నిర్వహించారు నామినేషన్ ప్రక్రియ సమీపించినందున సర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నికల్లో విజయ అవకాశాలు ఉన్న అభ్యర్థులను తమ పార్టీల తరఫున సన్నాహక సమావేశాల్లో ఏకాభిప్రాయంతో ఖరారు చేసేందుకు ముఖ్య అనుచరుల ద్వారా ప్రధాన ఆయా గ్రామాల్లో అధిపత్యం వహిస్తున్న నాయకులు అభ్యర్థిగా ఖరారు పై పలువురి అభిప్రాయాలను సేకరించారు ప్రత్యర్థి పార్టీల తరఫున ఎంపిక చేసిన తమ పార్టీల తరఫున సన్నాహక సమావేశాల్లో ఏకాభిప్రాయంతో ఖరారు చేసేందుకు ముఖ్య అనుచరుల ద్వారా ప్రధాన ఆయా గ్రామాల్లో ఆధిపత్యం వహిస్తున్న నాయకులు అభ్యర్థిత్వ ఖరారు పై పలువురి అభిప్రాయాలను సేకరించారు ప్రత్యర్థి పార్టీల తరఫున ఎంపిక చేసిన ప్రధాన రాజకీయ పార్టీ వారు కూడా అదే సామాజిక వర్గం అభ్యర్థిని ఎంపిక చేసేందుకు రాజకీయ ఎత్తు గడలు వేస్తున్నారని తెలిసింది ఏ సామాజిక వర్గానికి చెందిన ఎంపిక చేసిన అభ్యర్థిని పరిగణలోకి తీసుకొని గత ప్రభుత్వ అభివృద్ధి పనులతో ప్రతి ఒక్కరు ఓట్లు అడుగుదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆవులు లోడుతో వెళ్తున్న ఆటో బోల్తా

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఆవులులోడ్ తో వెళుతున్న ఆటో బోల్తా పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రీన్ ఫీల్డ్ పై ఆవుల లోడ్ తో వెళుతున్న ఆటో బోల్తా పడింది. సత్తుపల్లి వైపు నుండీ ఖమ్మం వైపు వెళుతున్న ఆటో కుప్పెనకుంట్ల ఎగ్జిట్ పాయింట్ వద్ద రోడ్డు పై వున్న దాన్యం కుప్ప తప్పించే క్రమంలో ఆటో బోల్తా కొట్టింది. ఆటో లోని ఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆటోలో వున్న స్పేర్ టైర్ పక్కనే వెళుతున్న గంగారం గ్రామానికి చెందిన రావులపల్లి రామ కృష్ణ అనే ద్విచక్ర వాహన దారుడికి తగిలి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. వి‌ఎం బంజర్ పోలీసులు సంఘటనా స్థాలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు సత్కారం

## -శుభాకాంక్షలు తెలిపిన పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన నూతి సత్య నారా యణ గౌడ్ సన్మాన కార్యక్ర మంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పెనుబల్లి మండల అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, ఈడ కమలాకర్ రావు, వంగా దామోదర్, వేముల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య క్రిస్మస్ సంబరాలకు రండి

## -ఐడిసి చైర్మన్ మువ్వకు ఆహ్వానం

## -ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్



**కల్లూరు, డిసెంబర్ 01 (సూర్య న్యూస్) :**

కల్లూరులో డిసెంబర్ 9న జరిగే ఐక్య క్రిస్మస్ సంబ రాలకు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు ను రావాలని క్యాంప్ కార్యాలయంలో ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ఐక్య క్రిస్మస్ సంబరాలకు అంతర్జాతీయ సువార్తికులు యంగ్ హెూలీ టీం వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ వెస్లీ రానున్నారనీ అన్నారు. ఏఐసీసీ నాయకులు ప్రేమ పూర్వక ఆహ్వానాన్ని అందించడంతో వారు సానుకూలంగా స్పందించి క్రిస్మస్ సంబరాలకు వస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, నియోజకవర్గ కన్వీనర్ కెనడి రాజు, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ దయాకర్, ప్రధాన కార్యదర్శి మోదుగు జాన్ పరంజ్యోతి, సలహాదారులు తెల్లూరి సంజీవరావు, సుందర్ రాజు, ఐక్య క్రిస్మస్ సంబరాల కోశాధికారి ఆదూరి రాజశేఖర్ పలువురు పాల్గొన్నారు.

# అస్మిత అథ్లెటిక్ లీగ్‌లో కే జి వి పి విద్యార్థుల ప్రతిభ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**



ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో తిరుమలాయపాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, విద్యార్థినులు ప్రతిభ కనబర్చి విజయకేతనం ఎగరవేశా రని పాఠశాల ప్రిన్సిపాల్ రమా కుమారి హర్షం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా స్థాయి అస్మిత అథ్లెటిక్ పోటీల్లో తిరుమలాయపాలెం (కేజీబీవీ ) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది . 9వ తరగతి విద్యార్థి అయిన బి. దీక్ష. 600 మీటర్స్ రన్నింగ్ లో జిల్లా ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చింది . విద్యార్థుల గెలుపుకు కృషి చేసిన పిఈటి షబానాను, ప్రథమ బహుమతి గెలుచుకున్న బి. దీక్షను . పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రమా కుమారి. ఎంఈఓ శ్రీనివాస్ అభినందించారు .

# నివాస ఇండ్ల మధ్య వైన్ షాపు పెట్టొద్దు

## -స్థానిక కార్పొరేటర్ సాల్మన్ రోజలీనా

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**




నివాసాల మధ్య వైన్ షాప్ పెట్టవద్దని ఇచ్చిన పర్మిషన్ వెంటనే రద్దుచేసి మరొక ప్రాంతానికి మార్చే విధంగా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని 23 వ డివిజన్ కార్పొరేటర్ రోజులిన డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ సాంబాని నగర్ బోర్డ్ ఎదుట కొత్తగా వైన్ షాపు తెరవబోతుంటే అక్కడి స్థానిక నివాస ప్రజలు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఇండ్ల మధ్య వైన్ షాపు పెట్టడంతో నివాస ప్రజలకు న్యూసెన్స్ గా మారుతోందని తక్షణమే వైన్ షాపును వేరే చోటుకు మార్చుకోవాలనీ మరోసారి ప్రజా సమస్యలపై కార్పొరేటర్ పల్లా రోజ్ లీన సాల్మన్ రాజు గళ మెత్తారు. డివిజన్ లో సంభాని నగర్ మెయిన్ రోడ్డు వద్దా ఏర్పాటు చేసిన వైన్ షాప్ కారణంగా డివిజన్ మహిళలు స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వైన్ షాప్ ముందు స్థానిక ప్రజలతో ధర్నా చేసి షాపు నీ బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అమరగాని వెంకన్న, డివిజన్ నాయకులు గడ్డం శీను , తిరుమల రావు, జ్యోతి, మెండే శ్రీను, స్థానికులు పాల్గొన్నారు.

# మద్యం అనుముతున్న వారిపై కేసు నమోదు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిని వి‌ఎం బంజర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నదన్న అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్న పెనుబల్లి గ్రామానికి చెందిన జిల్లెల్ల నరేష్ వద్ద నుండి 44 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని సదరు నరేష్ పై కేసు నమోదు చేసి ఎస్ఐ కే వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు.